క్లుప్తంగా

తైక్వాండోలో తేజశ్రీ సత్తా



అవనిగడ్డ: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో స్థానిక ఈశ్వర్ అకాడమీ విద్యార్థిని కూతాడి తేజశ్రీ బంగారు పతకం సాధించిందని అకాడమీ అధ్యక్షులు పి. విశ్వ తెలిపారు. యలమంచిలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్ 47 కిలోల విభాగంలో తేజశ్రీ బంగారు పతకం సాధించిందని చెప్పారు. ఈ నెల 29వ తేదీన రాజస్థాన్ కోటలో జరిగే జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు తేజశ్రీ ఎంపికైందని తెలిపారు. ఈ సందర్భంగా తేజశ్రీ, కోచ్ సుబ్బారావుని, తేజశ్రీ తల్లిదండ్రులు నాగమల్లేశ్వరి, వీరరాఘవరావుని ఎంపైర్ ఈశ్వర్‌తో పాటు పలువురు అభినందించారు.

గోల్డ్ కాయిన్ బహూకరణ



రావివారిపాలెం(మోపిదేవి): కృష్ణా మిల్క్ యూనియన్ కల్యాణ మస్తు పథకం కింద రావివారిపాలెం పాలకేంద్రం సొసైటీ సభ్యుడు బండి శ్రీనివాసరావు కుమార్తె లక్ష్మీదుర్గకు రూ. 20 వేల విలువగల గోల్డ్ కాయిన్ ఆదివారం అందజేశారు. కొత్తగా రావివారిపాలెం సంఘం అధ్యక్షుడు రావి లక్ష్మణరావు సంఘ సభ్యులను ప్రోత్సహించేందుకు సంఘం నుంచి రూ. 10 వేల నగదు అందించారు.

పూరిల్లు దగ్ధం



కృత్తివెన్ను: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. పడతడిక పంచాయతీ దేశమ్మగద్దె గ్రామానికి చెందిన కాటూరి రాంబాబు పూరింటిలో ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. క్షణాల్లో ఇల్లు మొత్తం కాలిబూడిదైంది. ఈ ప్రమాదంలో రెండు మోటారుబైక్‌లతో పాటు, బంగారు ఆభరణాలు, నగదు, విలువైన పత్రాలు మొత్తం కాలిపోయాయని సర్పంచ్ మందపాటి ప్రదీప్ తెలిపారు.

అంబేడ్కర్ బాటలో పయనిద్దాం

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్



కృత్తివెన్ను: సమాజంలో సామాన్యులు కూడా ఉన్నత పదవులు పొందుతున్నారంటే ఆనాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చూపిన మార్గమేనని, ఆయన చూపిన మార్గంలో మనమంతా పయనించాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్ అన్నారు. జైభీమ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కృత్తివెన్ను గుడిదిబ్బ ఎస్సీ ఏరియాలో రాజ్యాధికారంలో సామాజిక న్యాయం అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దళితుల సమస్యలు, వారిలో చైతన్యం, సామాజిక స్పృహ, రాజ్యాధికారంలో వారు అనుసరించాల్సిన విధానాలను వివరించారు. స్థానిక జైభీమ్ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. మత్తే నాగరాజు, నాగబాబు, లక్ష్మీనారాయణ, హేమాచలం, అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

కడవకొల్లుకు సన్మానం



అవనిగడ్డ: ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావును ఆదివారం రాత్రి ఘనంగా సన్మానించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ తదితరులు కడవకొల్లుకు పూలమాల వేసి సత్కరించారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ కడవకొల్లు నియామకం ద్వారా నియోజకవర్గంలో రైతులకు మరింత మంచి జరగనుందని చెప్పారు. కడవకొల్లు మాట్లాడుతూ ఈ పదవి ద్వారా తనపై మరింత భాధ్యత పెరిగిందన్నారు. వైస్ ఎంపీపీలు దిడ్ల కిరణ్, పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల కో–ఆప్షన్ సభ్యుడు షేక్ నజీర్‌బాషా, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎంపీటీసీలు బడే రమాదేవి, జరూషారాణి, గణేష్, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చేలా జగన్ పాలన

- వైఎస్ ఆశయాలు నెరవేరుస్తూ ముందుకు
- మళ్లీ జగనే సీఎం కావాలని కోరుకుంటున్న ప్రజలు
- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు
- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం



అవనిగడ్డలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి, నాయకులు

అవనిగడ్డ: అన్నివర్గాల ప్రజలు మెచ్చేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ పతాకాలను ఎగురవేసి కేక్‌లు కట్‌చేశారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అవనిగడ్డలో ఎమ్మెల్యే సింహాద్రి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే సింహాద్రి, ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో మరింతగా ఆదరించాలని కోరారు. తొలుత పార్టీ కార్యాలయం నుంచి వంతెన సెంటర్ వరకూ ర్యాలీగా నిర్వహించారు. అనంతరం వంతెన సెంటర్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల కో–ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్‌బాషా, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

● బంటుమిల్లి: స్థానిక లక్ష్మీపురం సెంటర్‌లోని దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఎంపీపీ వి. చినబాబు, వైస్ ఎంపీపీ ఓ. చిన్నారిబాబు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ టి. శ్రీనివాసరావు, ఆర్‌బీకే మండల కన్వీనర్ పి. సుందరయ్య, సచివాలయాల మండల కన్వీనర్ కె. సుబ్బారావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం. రాజబాబు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

● పెడన: పెనుమల్లి గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొండవీటి నాగబాబు ఆధ్వర్యంలో సర్పంచ్ గరికిపాటి వెంకట రామానాయుడు, రాజులపాటి అచ్యుతరావు తదితరులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ రాజులపాటి వాణి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గరికిపాటి చారుమతి కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. బెజవాడ నాగబాబు, దావు బైరవలింగం, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పట్టణ కన్వీనర్ బండారు మల్లికార్జునరావు, జోగి రాజీవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఖాజా, ఫ్లోర్‌లీడర్ కటకం ప్రసాద్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మచిలీపట్నం రోడ్డులోని పెట్రోల్‌బంకు సమీపంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. 15, 16వ వార్డుల్లో వద్ద పార్టీ జెండాలను ఆవిష్కరించారు. బంటుమిల్లి రోడ్డు సెంటరు, తోటమూలలోని వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు.

ఘంటసాలలో..

ఘంటసాల(అవనిగడ్డ): ఘంటసాల ప్రధాన సెంటర్, కొడాలి సెంటర్‌లో జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావ్ కేక్ కట్ చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల సచివాలయ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాబు, ఘంటసాల, కొత్తపల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్లు వేమూరి రత్నశేఖర్, తాతినేని వెంకట కృష్ణారావు, సర్పంచ్‌లు రాచూరి ప్రసాద్‌బాబు, ముళ్లపూడి పట్టాభి రామారావు, నాయకులు పాల్గొన్నారు.

● మోపిదేవి: మండలంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. గ్రామ సర్పంచ్ నందిగం మేరీరాణి, గ్రామ పార్టీ కన్వీనర్ కారుమూరి తాతయ్య, ఎంపీటీసీ కారుమూరి శివనాగరాజు, పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు, నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

గూడూరు: గూడూరులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో స్థానిక పార్టీ నాయకులతో కలిసి మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ పాల్గొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మహిళలకు చీరల పంపిణీ చేశారు. నాయకులు గొరిపర్తి రవికుమార్, ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ గొరిపర్తి వరలక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ తలుపుల వెంకట కృష్ణారావు, సర్పంచి లింగం సులోచనారాణి, రైల్వే బోర్డు సభ్యుడు మోటీపల్లి రత్నారావు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ చినబాబు



పెనుమల్లిలో ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ వాణి, చారుమతి తదితరులు



పెడనలోని బంటుమిల్లి రోడ్డులో కేక్ కట్ చేస్తున్న జోగి రాజీవ్



ఘంటసాలలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ, ఏఎంసీ చైర్మన్

ప్రతి హామీని అమలు చేశారు



బందరు వేడుకల్లో పాల్గొన్న పేర్ని కిట్టు, నాయకులు

కోనేరుసెంటర్: ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి సంక్షేమ పాలన అందిస్తున్నారని యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. మచిలీపట్నంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జెండా.. పేదలకు అండ

కృత్తివెన్ను: పేద ప్రజలకు అండగా ఉండేందుకే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 12 ఏళ్ల కిందట వైఎస్సార్ సీపీని స్థాపించి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారని ఆ పార్టీ నాయకులు అన్నారు. వైఎస్సార్ సీపీ 12 వసంతాలు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆదివారం మండల వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, ప్రజలు సంబరాలు చేసుకున్నారు. లక్ష్మీపురం పల్లెపాలెం వద్ద మండల పార్టీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ ప్రజలకు, రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, పార్టీ మండల కన్వీనర్ వెంకట్రాజు, పల్లెపాలెం సర్పంచ్ కొల్లాటి రాజు, నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగన్ ధ్యేయం

కోడూరు: స్థానిక ప్రధాన సెంటర్‌లో నేతలు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం పరితపిస్తూ, అనేక పథకాలు అమలు చేస్తున్నారని నేతలు కొనియాడారు. తొలుత వంతెన సెంటర్‌లో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీర వెంకట నారాయణరావు, ఎంపీటీసీలు బడే గంగాధరరావు, తిమ్మన నాంచారయ్య, సచివాలయాల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు, బీసీ, ఎస్సీ సెల్ కన్వీనర్లు చేబోయిన కృష్ణారావు, వెన్నా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో మరోసారి గెలుపు బాటలు వేద్దాం

చల్లపల్లి: ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో పనిచేసి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయానికి బాటలు వేద్దామని జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కల్యాణి అన్నారు. ఆదివారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రధాన కూడలిలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఒకటో వార్డులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. మండల ఇన్‌చార్జి ఇంకొల్లు శేషగిరి, హెచ్‌ఆర్‌సీఓఐ రాష్ట్ర చైర్మన్ రాజులపాటి శివప్రసాద్, ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, నూకల వెంకటేశ్వరరావు, మాజేరు పీఏసీఎస్ చైర్మన్ అరజా శివశంకర్, తుమ్మల వెంకటేశ్వరరావు, వీరయ్య, పరుచూరి వెంకన్నబాబు, గోవాడ మోహనరావు, నర్రా కృష్ణ పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ కల్యాణి తదితరులు



గూడూరులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న జోగి రాజీవ్, నాయకులు



మోపిదేవిలో సర్పంచ్ మేరీరాణికి కేక్ తినిపిస్తున్న నాయకులు



కోడూరులో కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు

చిట్టి పిళ్లారయ్య వార్షికోత్సవాలు ప్రారంభం



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పేర్ని, ఉప్పాల దంపతులు

మచిలీపట్నంటౌన్: బుట్టాయిపేటలోని వల్లభాంబ సమేత మహాగణపతి పంచాయతన క్షేత్రం (చిట్టి పిళ్లారయ్య)లో శతచండీ సహిత మహారుద్ర యాగం అష్టమ వార్షికోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం నుంచి ఈనెల 18వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయి. ఆదివారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు మహారుద్ర యాగం, శతచండీ యాగం నిర్వహించి హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి చేశారు. ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య, జయసుధ దంపతులు, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, రాము దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

నేడు పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

మచిలీపట్నంటౌన్: నగరంలోని 34వ డివిజన్‌లో నూతన పైప్‌లైన్ పనులకు వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) సోమవారం శంకుస్థాపన చేస్తారని నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు బ్రహ్మంగారి గుడి వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

నేడు హుండీ కానుకల లెక్కింపు

మచిలీపట్నంటౌన్: గొడుగుపేటలోని వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం ఉదయం 10 గంటలకు హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ గోపాలరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుల్తానగరంలోని అభయాంజనేయస్వామి వారి దేవస్థానంలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు.

ప్రకృతి సేద్యంతో అధిక దిగుబడులు

పెడన: రైతులు ప్రకృతి సేద్యం చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ శాఖ మచిలీపట్నం సబ్ డివిజినల్ యాంకర్ ఓ. స్వామిబాబు అన్నారు. ఆదివారం మండలంలోని అచ్చయ్యవారిపాలెంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వామిబాబు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతమవుతుందని, తద్వారా పంట దిగుబడులు అధికంగా ఉంటాయని చెప్పారు. గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రైతులు జొన్నల నాగబాబు, కె. బాలబాలాజీ, నాంచారమ్మ, నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

జగన్ వచ్చాకే మా కష్టాలు తీరాయి



వృద్ధురాలితో మాట్లాడుతున్న పేర్ని కిట్టు

కిట్టు వద్ద వృద్ధాప్య పెన్షన్‌దారుల ఆనందం

మచిలీపట్నంటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో మాలాంటి వృద్ధులకు ఎంతో మేలు జరుగుతోందని పలువురు వృద్ధులు వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)తో అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం 49వ డివిజన్‌లో జరిగింది. డివిజన్‌లోని గడప గడపకు పేర్ని కిట్టు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు వృద్ధులు ఆయనతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన వచ్చాక తమ కష్టాలు పూర్తిగా తీరాయని చెప్పారు. చంద్రబాబు పాలనలో పింఛను తీసుకునేందుకు పోస్టాఫీసులకు, బ్యాంకులకు వెళ్లి రోజుల తరబడి పడిగాపులు కాసే వారమని చెప్పారు. ఆ తరువాత మునిసిపల్ సిబ్బందితో పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్ల వద్ద పింఛను పంపిణీ చేసే వారని, అప్పుడు కూడా వరుసలో నిల్చుని పింఛన్ల కోసం ఇబ్బందులు పడాల్సి వచ్చేదని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తెల్లవారక ముందే వలంటీర్లు తమ తలుపుతట్టి పింఛన్లను అందజేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు తామంతా ముందుంటామని భరోసా ఇచ్చారు. డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, కార్పొరేటర్ పల్లి శేఖర్, డివిజన్ కన్వీనర్లు పల్లి విశాంత్, ముక్కు రమాదేవి, పూలదాసు రమేష్, పలు డివిజన్ల పార్టీ ఇన్‌చార్జీలు, గృహసారథులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మలచెరువులో..

కోనేరుసెంటర్: ఒకటో తేదీ వచ్చిందంటే తెల్లారక ముందే వలంటీర్లు తలుపు తట్టి పెన్షన్లు అందజేస్తున్నారు బాబూ.. ఇదంతా ముఖ్యమంత్రి జగన్ పుణ్యమేనంటూ తుమ్మలచెరువు గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఆనందం వ్యక్తంచేశారు. ఆదివారం మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పేర్ని కిటు ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికుడు కంచర్లపల్లి పోతురాజు, రైతులు అరవ వెంకయ్య, బాలిరెడ్డి ఆనందరావు మాట్లాడుతూ తమకు అందిన పథకాల లబ్ధిని వివరించారు. గ్రామ ఇన్‌చార్జీలు తలారి శ్రీనివాసరావు, తలుపుల లక్ష్మణ్, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు నూతన రామాలయ ప్రతిష్ఠ

రామానగరం (చల్లపల్లి): లక్ష్మీపురం పంచాయతీ రామానగరంలో పునర్నిర్మించిన నూతన కోదండ రామస్వామి దేవాలయ ప్రతిష్ఠ సోమవారం జరుగుతుంది. ఉదయం నూతన దేవాలయంలో సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. ఆదివారం ప్రతిష్ఠా మూర్తులకు ధాన్య, క్షీర, జల, పుష్ప అధివాస హోమాలు నిర్వహించారు.

ఘనంగా శివనాగేంద్రస్వామి ఉత్సవాలు

నడకుదురు (చల్లపల్లి): శివనాగేంద్రస్వామి వారి ఆలయ 34వ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. నడకుదురు పంచాయతీ నాదెళ్లవారిపాలెంలో శివ నాగేంద్ర స్వామి ఆలయం వద్ద, పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారి నాగ పుట్టలో పాలు పోసి పండ్లు సమర్పించారు. ఆలయ పెద్దలు జంపాన బాబూరావు ఆధ్వర్యంలో భజనలు, అన్న సమారాధన నిర్వహించారు.

ఐదుగురు జూదరుల అరెస్ట్

ఘంటసాల(అవనిగడ్డ): ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం కరకట్ట కింద పేకాట శిబిరంపై ఆదివారం ఎస్ఐ కూచిపూడి శ్రీనివాస్ దాడిచేసి ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2,050 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎవరన్నా పేకాట, జూదాలు ఆడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పెడన: మండలంలోని నందిగామ గ్రామంలో పేకాడుతున్న 15 మందిని పెడన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెడన ఎస్ఐ వి. రవిచంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామ గ్రామంలో పేకాడుతున్నట్లు సమాచారం అందడంతో ఆదివారం మధ్యాహ్నం దాడులు నిర్వహించి 15 మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.13,340 స్వాధీనం చేసుకున్నారు.

పేకాట శిబిరంపై దాడి

వక్కలగడ్డ(చల్లపల్లి): పేకాట, జూదాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ సీహెచ్ చినబాబు హెచ్చరించారు. ఆదివారం మండల పరిధిలోని వక్కలగడ్డలో పేకాట శిబిరంపై ఎస్ఐ చినబాబు తమ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.25,800 స్వాధీనం చేసుకున్నారు.

గుండె జబ్బులపై అప్రమత్తంగా ఉండాలి

కార్డియాలజిస్ట్ తోట ప్రేమ్

మచిలీపట్నంటౌన్: గుండె జబ్బులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కార్డియాలజిస్ట్ తోట ప్రేమ్ అన్నారు. ఈడేపల్లిలోని సత్యసాయి సేవా సమితి భవనంలో ఆదివారం గుండె జబ్బులు, నివారణ చర్యలు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ప్రేమ్ మాట్లాడుతూ గుండెకు సంబంధించిన జబ్బులను అలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. హృద్రోగ సమస్యలతో బాధపడే వారు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షల ద్వారా వ్యాధి తీవ్రతను గుర్తించి వైద్యం పొందితే ఇబ్బందులు తొలగుతాయని చెప్పారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయ స్థితికి చేరే ప్రమాదం ఉందన్నారు. వైద్యులు శివప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం, లీలారాణి, రాంబాబు పాల్గొని పలు వ్యాధులపై అవగాహన కల్పించారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ పి. ఆంజనేయకుమార్ తదితరులు పర్యవేక్షించారు. అనంతరం పేదలకు నిత్యావసర సరుకులు అందజేసి అన్నసమారాధన నిర్వహించారు.

కోడి పందేల శిబిరంపై పోలీసుల దాడులు

కోనేరుసెంటర్: మండల పరిధిలోని కొత్తపూడిలో జరుగుతున్న కోడిపందేలపై రూరల్ ఎస్ఐ చాణక్య ఆధ్వర్యంలో దాడి చేసి నలుగురు పందెంరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఒక కోడి, రూ. 3,140 నగదును స్వాధీనం చేసుకున్నారు. జొన్నలవారిమోడి గ్రామంలో సెబ్ సిబ్బంది నలుగురు వ్యక్తులను పట్టుకోవటంతో పాటు ఐదు వాహనాలు, రెండు కోళ్లు, రూ. 850 నగదును స్వాధీనం చేసుకున్నారు.

భక్తిశ్రద్ధలతో సిలువ మార్గం



సిలువ మార్గం నిర్వహిస్తున్న ఫాదర్ సురేష్‌మెర్లో

అవనిగడ్డ: రేగుల్లంకలో ఆర్‌సీఎం సంఘం ఆధ్వర్యంలో సిలువ మార్గం జరిగింది. కోటగిరిలంక ప్రధాన విచారణ గురువు సురేష్‌మెర్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంఘ పెద్దలు, సంఘస్తులు రేగుల్లంక సిలువను ఎత్తుకుని గ్రామంలోని 14 స్థలాల్లో ప్రార్థనలు చేస్తూ, క్రీస్తు గీతాలు ఆలపిస్తూ తిరిగారు. ఉపదేశి కంచర్ల అల్ఫన్సా, స్థానిక సంఘ పెద్దలు ఆరిగ ఇస్సాకు, ప్రకాష్, యాకోబు, బాబూరావు, పలు గ్రామాలకు చెందిన సంఘ సభ్యులు పాల్గొన్నారు.